

## ఇందిరమ్మ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

యాచారం,ఫిబ్రవరి 02(ప్రజాకలం)

ప్రజల మధ్య ఐకమత్యానికి కాలనీలు ఎంతో ఉపయోగపడుతాయి.కుటుంబాల మధ్య స్నేహం,మమతానుబంధాలు పెంపొందించడంలో కాలనీలు ప్రముఖ పాత్ర వహిస్తాయి.కాలనీలు ఆహ్లాదకరంగా ఉండాలన్నా,అభివృద్ధి చెందాలన్నా,సమస్యలు సత్వరమే పరిష్కారం కావాలన్నా కాలనీకి కమిటీ అనేది ఎంతో అవసరం.ఇందులో భాగంగా యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఇందిరమ్మ కాలనీలో ఆదివారం నూతన కమిటీ వేయడం జరిగింది.ఇందిరమ్మ కాలనీ అధ్యక్షుడిగా కానమోని నరసింహ,ఉపాధ్యక్షులుగా దూసరి శివకుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా కారింగ శంకర్,కార్యదర్శిగా ఉత్తర పల్లి మహేష్,కోశాధికారిగా శేఖర్ ఎన్నికయ్యారు.ఎన్నికైన కమిటీకి కాలనీవాసులు శుభాకాంక్షలు తెలపడంతోపాటు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు,ఉపాధ్యక్షులు కానమోని నరసింహ,దూసరి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ..ఇందిరమ్మ కాలనీ అభివృద్ధికి తమ శాయశక్తులా కృషి చేస్తామని చెప్పారు.కాలనీలోని ప్రతి ఒక్కరినీ కలుపుకుపోతూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచేలా ఇందిరమ్మ కాలనీని తీర్చిదిద్దుతామని ప్రకటించారు.ఇందుకు కాలనీలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.తమ ఎన్నికకు సహకరించిన కాలనీ వాసులందరికీ ఈ సందర్భంగా నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్ర బడ్జెట్

## సీపీఎం మండల కార్యదర్శి బుగ్గరాములు

ఇబ్రహీంపట్నం,జనవరి2(ప్రజా కలం )

కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు అన్నారు. శనివారం పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం సాగర్ రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు మాట్లాడుతూ..కేంద్రం 2025–26 సంవత్సరానికి ప్రవేశపెట్టి 50,65,345/– కోట్ల బడ్జెట్లో బడా కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడే బడ్జెట్ తప్ప సామాన్య ప్రజలకు లబ్ధి కల్పించే విధంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భారత భీమ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులు అనుమతిస్తూ దేశభీమ సంస్థల ఉనికిని ప్రమాదంలో పడేసే విధంగా ఉందన్నారు. విద్య, వైద్యానికి 3శాతం నిధులు కేటాయించడం సరైనది కాదు. వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టి కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసమే నిధుల కోత విధించారు. వ్యవసాయ ఎరువులపై సబ్సిడీలో కోత విధించడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నట్టు 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇచ్చిన ద్రవ్యోల్బణం, పెరిగిన ధరలతో పోలిస్తే ఇది తక్కువేనన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నిధుల కేటాయింపు లేదు. ఉత్తర ప్రదేశ్, బీహార్, ఢిల్లీ ఎన్నికలలో లబ్ధి పొందడానికి ఈ బడ్జెట్ ను పెట్టారు. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది పార్లమెంటు సభ్యులు ఉన్న తెలంగాణకు నిధులు తీసుకురాని అసమర్థులన్నారు. వెంటనే తెలంగాణకు బడ్జెట్ కేటాయించి అభివృద్ధికి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, మండల నాయకులు తులసిగారి నర్సింహ,పురుషోత్తం, వీరేశం,స్వప్న,యాదగిరి, వంశీ,తరంగ్,చరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 60 మంది పిల్లల్ని పట్టుకున్న పోలీసులు..

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)ఫిబ్రవరి 02 : కౌన్సిలింగ్ చేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు ఆపరేషన్ స్మైల్ - XI వివరములు వెల్లడించిన ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సింధు శర్మ నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో జనవరి 01 2025 నుండి జనవరి 31 వరకు ఆపరేషన్ స్మైల్ - XI కొనసాగిందని నిజామాబాద్ ఇంచార్జ పోలీస్ కమీషనర్ సి.హెచ్. సింధు శర్మ, ఐ.పి.యస్. తెలియజేశారు.ఈ ఆపరేషన్ స్మైల్ -XI ముఖ్య ఉద్దేశ్యం 18 సంవత్సరాలోపు తప్పిపోయిన, వదిలివేయబడిన కార్మికు లుగా ఉన్న బాలబాలికలు ఉన్నట్లయితే అలాంటి వారి సమాచారం సేకరించి, వారితో పని చేయించిన యాజమానిపై కేసు నమోదు చేయడం కాని లేదా వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేసి అప్పగించడం కాని, తల్లి దండ్రులు లేని వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటి (సి.డబ్ల్యూ.సి) వారికి అప్పజెప్పడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ



ఆపరేషన్ స్మైల్ - XI లో భాగంగా నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో నిజామాబాద్, ఆర్మూర్ , బోధన్ డివిజన్ లో మొత్తం 60 మంది పిల్లల్ని పట్టుకోవడం జరిగింది. ఇందులో నిజామాబాద్ డివిజన్ నందు రెండవ పోలీస్ స్టేషన్ నందు ఒక్క యజమాని పై, ఆర్మూర్ డివిజన్ నందు నందిపేట్ పోలీస్ స్టేషన్ నందు ఒక్క యజమానిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం జరిగింది. మిగిత పిల్లల్ని సి.డబ్ల్యూ.సి వారి ఆదేశాల మేరకు వారి వారి తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగిందన్నారు. అలాగే తప్పిపోయిన పిల్లల వివరాలను దర్పన్ యాప్ నమోదు చేసి వారి అడ్రస్ లను గుర్తించడానికి ప్రయత్నించడం జరిగింది. ఈ ఆపరేషన్ స్మైల్ –XI లో పట్టుకున్న పిల్లల వివరాలు తెలియజేశారు. నిజామాబాద్ సబ్ డివిజన్ వారిగా గుర్తించిన బాలల వివరాల సంఖ్య 21,ఆర్మూర్ సబ్ డివిజన్ వారీగా గుర్తించిన బాలల వివరాల సంఖ్య 16, బోధన్ సబ్ డివిజన్ వారిగా గుర్తించిన బాలల వివరాల సంఖ్య 23, మూడు సబ్ డివిజన్ ల వారీగా గుర్తించిన బాలల మొత్తం వివరాల సంఖ్య 60 గా గుర్తించామన్నారు. వీరికి నిజామాబాద్ సబ్ డివిజన్ లో కౌన్సిలింగ్ చేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన వివరాలు సంఖ్య 21, ఆర్మూర్ సబ్ డివిజన్ లో కౌన్సిలింగ్ చేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన వివరాల సంఖ్య 16, బోధన్ సబ్ డివిజన్ లో కౌన్సిలింగ్ చేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన వివరాల సంఖ్య 23, మొత్తం మూడు సబ్ డివిజన్ లో కౌన్సిలింగ్ చేసి 60 మందిని వారి కుటుంబ సభ్యులకు అందజేసామని వివరించారు.



## వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

నాగిరెడ్డిపేట్ ఫిబ్రవరి 2 ప్రజా కలం

నాగేటి పేట మండలం తాండూరు కిచ్చన్నపేట సొసైటీ ఆకిడి గంగారెడ్డి కూతురు సాత్విక వివాహ మహోత్సవానికి ప్రముఖ రాజకీయ నాయకులు హాజరై వదివారులను ఆశీర్వదించారు.ఆదివారం మేడ్చల్ జిల్లా కొమ్మేపల్లి వద్ద గల హైందవ నిమంత్రన్ లో జరిగిన వివాహానికి నాగిరెడ్డిపేట్ మాజీ జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వదూ వరులను ఆశీర్వదించారు

# లక్ష డప్పులతో మన గుండె చప్పుడు వినిపిద్దాం...



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 02. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయడానికి లక్ష డప్పులతో మన గొంతు వినిపించాలని పాత్రికేయులు ఉషనగల్ల శ్రీనివాస్, మన్నె గణేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు లు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని ఎల్కల్, వడ్డేపల్లి, రామారం, కొత్తపల్లి గ్రామాలలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి ఆధ్వర్యంలో లక్ష డప్పులు, వేయి గుంతుకలు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు కాకపోవడంతో మాదిగ, మాదిగ ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. వేల గొంతులు, లక్ష డప్పుల మోతలతో ఈ నెల 7న హైదరాబాదులో జరిగే భారీ బహిరంగ సభకు మండలంలోని మాదిగ జాతి మొత్తం తరలిరావాలన్నారు. అంతకుముందు వడ్డేపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు రవి ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ కమిటీనీ ఎన్నుకున్నారు. వడ్డేపల్లి గ్రామ అధ్యక్షులుగా చిరంజీవి, కొత్తపల్లి గ్రామ అధ్యక్షులుగా స్వామి, వడ్డేపల్లి ఉపాధ్యక్షులుగా బండ్ల స్వామి, కొత్తపల్లిలో పర్శరాములు, ప్రవీణ్, వడ్డేపల్లిలో ప్రధాన కార్యదర్శిగా అంకగళ్ల రమేష్, కొత్తపల్లిలో ఎల్లం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రవి, పరశురాములు, దాసు, లక్ష్మణ్, మల్లేష్, రాములు, మల్లమల మల్లేశం, ఎర్రోళ్ల కృష్ణ, చెవుల పోచయ్య, చిన్న మల్లేశం, పొట్టోళ్ల ఎల్లం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు



గజ్వేల్:02 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన పరికి సుమన్ గత నెల కుటుంబ సమస్యలతో పురుగుమందు సేవించి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది విషయం తెలుసుకున్న పదో తరగతి స్నేహితులు ఆదివారం పరికి సుమన్ కుటుంబాన్ని పరామర్శించి సుమన్ కుటుంబ సభ్యులకు పదో తరగతి స్నేహితుల సహకారంతో 25000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎల్కంటి సురేష్, పిట్ల నరేష్, పుల్లా సతీష్, బాకీ కృష్ణ, వాసరి రాజు, డాకిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పిట్ల రాము, రాచమల్ల సుధాకర్, టంగుటూరి బాలరాజ్, డప్పు కరుణాకర్ లు పాల్గొన్నారు

## నిజామాబాద్ రానున్న జైళ్ల శాఖ డీజీ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 02:



నిజామాబాద్ జిల్లా కేంద్ర కారాగారంకు జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా రానున్నారు. నిజామాబాద్ జిల్లా జైలులో సోమవారం వివింగ్ యూనిట్ ప్రారంభానికి డిజి వస్తున్నట్లు తెలిసింది. నిజామాబాద్ జిల్లా జైలు సందర్శనతో పాటు వివింగ్ యూనిట్ ప్రారంభ వేడుకలలో జైళ్ళ శాఖ వరంగల్ రేంజ్ డిఐజి సంపత్ తో పాటు నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సింధూశర్మలు,ఇతర అధికారులు పాల్గొననున్నారు అని తెలిసింది.

## గుండ్లకుంట్ల భక్తాంజనేయ స్వామి దేవాలయంలో దొంగల బీభత్సం

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 02:

నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని దొంగలు బీభత్సం సృష్టించారు.. శనివారం రాత్రి గ్రామ శివారులో ఉన్న గుండ్లకుంట్ల భక్తాంజనేయ స్వామి దేవాలయంలో దేవాలయము తాళం. పగలగొట్టి అందులో ఉన్న వీరాంజనేయ స్వామి విగ్రహాన్ని. అదేవిధంగా రెండు రూములలో తాళాలు పగలగొట్టి ఉన్న కొంత వస్తువులను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించుకునిపోయారని ఆలయ అర్చకురాలు లక్ష్మి పంతులమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనదని దొంగతనం జరిగిన స్థలాన్ని స్థానికై అనిల్ రెడ్డి పరిశీలించారు.. సంఘటన స్థలాన్ని క్లూస్ టీం సభ్యులు నిందితుల ఆధారాలను సేకరించారు ..



# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ..

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి)ఫిబ్రవరి 02:

జక్రాన్ పల్లి మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల నుండి ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశంతో జక్రాన్ పల్లి గ్రామానికి చెందిన సుమారు 6గురికి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అందజేసినట్లు నిజాంబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్ తెలిపారు. జక్రాని పెల్లి గ్రామానికి చెందిన ప్రణయ్ కుమార్ కు రూ.19000, ప్రణీత్





కుమార్ కు రూ.6000, బండారి గంగామణికి రూ.50000, గడం గంగారాం కు రూ.8000, నారెడ్ల సత్యగంగు కు రూ.10000, ఈశ్వరమ్మకు రూ.12500 ల చెక్కు లను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సర్పంచ్ ఎక్స్ ఎంపీటీసీకాట్ పల్లి నర్సారెడ్డి, రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సొప్పరి వినోద్, సైకిల్ టెక్స్ అక్బర్, డిస్ రాజు, జీతేందర్ నాయక్, మోతె సాయిలు, నట్టా తిరుపతి, బుస శ్రీధర్, సొప్పరి సుధీర్, గన్న జనార్దన్, మున్నాఫ్, గన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 02:

ఆర్మూర్: గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, నందిపేట ఎస్సై చిరంజీవి తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. నిజామాబాద్ నుంచి వచ్చి మండలంలోని వివిధ గ్రామాల్లో గంజాయి అమ్ముతున్న షేక్ అఫ్రోజ్, షేక్ మహబూబ్ను అరెస్టు చేసి రిమాండ్కు తరలించామన్నారు. నిందితుల నుంచి రెండున్నర కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.






గోల్డ్ మెడల్ సాధించిన రాయపోల్ విద్యార్థిని గల్వ మానస

# కష్టపడి చదివితే ఫలితం మనదే

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 02.

రాయపోల్ విద్యార్థిని బీటెక్ ఫుడ్ టెక్నాలజీలో గ్రాడ్యుయేట్ పట్టతో పాటు "గోల్డ్ మెడల్" బంగారు పతకం సాధించి ప్రశంస పత్రాన్ని చెన్నైలోని మధురై కళాశాలింగం యూనివర్సిటీ నుండి 37వ స్నాతకోత్సవం సందర్భంగా కళాశాలింగం యూనివర్సిటీలో ఆదివారం ఏర్పాటు చేసిన అవార్డు కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ల చేతుల మీదుగా గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంసా పత్రం. అందించి బీటెక్ ఫుడ్ టెక్నాలజీలో ర్యాంకు సాధించిన మానసను వైస్ ఛాన్సర్ అభినందించారు. కాగా మానస పేదరికంలో పుట్టి చిన్నప్పటినుంచి చదువుపై ఎంతో దృష్టి పెట్టి ఏదో ఒక రంగంలో రాణించాలని పట్టుదలతో చదువుకుంది. రెండవ తరగతి వరకు ముబారాస్ పూర్ లో చదువుకొని తర్వాత మంజీరా స్కూల్ గజ్వేల్ లో ఏడవ తరగతి వరకు చదివి తర్వాత సెంటిమేరి ప్రజ్ఞపుర్ పాఠశాలలో చదివి. ఉన్నత చదువులు శ్రీ చైతన్య కళాశాలలో విద్యనభ్యసించి 950లో మొదటి విభాగంలో ఉతీర్ణత సాధించింది. ఆటూ తర్వాత ఎంబిబిఎస్ కోర్స్ తీసుకునేందుకు నీటుకు ప్రిపేర్ అయి పరీక్షలు రాసినప్పటికీ కొద్ది మార్కులతోనే సీట్ కోల్పోయిన నిరుత్సాహం చెందకుండా చెన్నైలోని మధురై కళాశాలింగం యూనివర్సిటీలో బీటెక్ ఫుడ్ టెక్నాలజీ చదవడానికి ఎంట్రన్స్ పరీక్ష రాసి సీటు రావడంతో ఆ కళాశాలలో చేరింది నాలుగు సంవత్సరాల కోర్సులో ఎప్పుడు ప్రథమ ర్యాంకును సాధించింది. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని అనుకున్న లక్ష్యాన్ని గల్వ మానస నెరవేర్చడం పట్ల వారి తల్లిదండ్రులు గల్వ మహేందర్ రెడ్డి, గల్వ రేఖ, గ్రామస్తులు, మండలంలోని నాయకులు అభినందించారు.




# దౌల్తాబాద్ ఏఎస్ఐ అంతన్నగారి సాయిలు వీడ్కోలు

## మండలానికి చేసిన సేవలు అభినందనీయం

## దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 02.

దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ అంతన్నగారి సాయిలు మెదక్ జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా ఆయనకు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగిందని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ సాయిలుకు సిబ్బందితో కలిసి శాలువతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు బదిలీ కావడం సర్వసాధారమైనప్పటికీ ఏఎస్ఐ సాయిలు దౌల్తాబాద్ నుంచి బదిలీ కావడం బాధాకరమన్నారు. ఏఎస్ఐ సాయిలు గత మూడు సంవత్సరాల నుంచి దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నడని, పోలీస్ శాఖలో క్రమశిక్షణ అంకితభావంతో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా గుర్తింపు ఉ ంటుందని తెలిపారు. సాయిలు క్రమశిక్షణకు అంకితభావానికి మారుపేరుగా పనిచేస్తూ ఎక్కడ పనిచేసిన అందరితో కలిసిమెలిసి ఆప్యాయతగా ఉండేవారని



పోలీస్ స్టేషన్ కి వచ్చిన ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకునేవారున్నారు. బదిలీ వెళ్ళిన పోలీస్ స్టేషన్ లో కూడా శాంతి భద్రతలు కాపాడటంలో, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో సక్రమంగా విధులు నిర్వహించుకుంటూ మంచి పేరు సంపాదించుకోవాలని ఆశిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ హెడ్ కానిస్టేబుల్ విక్రం రెడ్డి, పోలీస్ సిబ్బంది స్వామి, సతీష్, సాయి, ప్రవీణ్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ రీజియన్ సమావేశం

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

## - తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి




గజ్వేల్:02 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లైన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ 320 డీ రీజియన్ సమావేశం ఏర్పాటు చేశారు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన లయన్స్ క్లబ్ సభ్యులకు సన్మానం చేశారు అలాగే వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వారిని ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్ సి రాజమౌళి, డిస్టిక్ 320 డీ గవర్నర్ నగేష్ పంపాటి, లయన్స్ క్లబ్ ప్రముఖులు మాట్లాడుతూ, లయన్ గోలి సంతోష్ సేవలు అభినందనీయమని, వ్యాపారంలో రాణిస్తూ సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రీజియన్ చైర్మన్ గా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రీజియన్ సమావేశం ఘనంగా నిర్వహించడం అభినందనీయమని సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు




# యాదగిరి మరణం ప్రజా ఉద్యమానికి తీవ్రలోటు: సీపీఐ

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 (ప్రజా కలం)

సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్య దర్శిగా సుదీర్ఘకాలం పని చేసిన కామ్రేడ్ యాదగిరి అంత్యక్రియలు ఆదివారం ముగిశాయి. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద వివిధ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ హాజరయ్యారు. ప్రజాపంథా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు రమ మాట్లాడుతూ.. యాదగిరి మరణం ప్రజా ఉద్యమానికి తీవ్ర లోటని పేర్కొన్నారు.

# కేంద్రంపై ఎమ్మెల్సీ కవిత ఫైర్

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 (ప్రజా కలం)



జనగణనపై నిజామాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేంద్రాన్ని నిలదీశారు. జనగణన ఇంకెప్పుడు చేస్తారని ప్రశ్నించారు. జనాభా లెక్కలు లేకుండా దేశ సామాజిక, ఆర్థిక పరిస్థితి ఎలా తెలుస్తుందన్నారు. ప్రగతిశీల విధానాలకు జనాభా లెక్కలు తప్పనిసరి అని పేర్కొంటూ జనగణనపై కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.



# తెలంగాణ నెట్బాల్ కోచ్ గా రమేష్

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 (ప్రజా కలం)

ఉత్తరాఖాండ్లో ఈ నెల 3 నుంచి 15 వరకు 38వ జాతీయ క్రీడలు జరగనున్నాయి. ఈ పోటీల్లో పాల్గొనే తెలంగాణ నెట్బాల్ జట్టుకు శిక్షకుడిగా జిల్లాకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు రమేశ్ ఎంపికైనట్లు అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తెలిపారు. రమేష్ ప్రస్తుతం జన్నేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఈటీగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనను డీఈవో అశోక్, ఎస్జీఎఫ్ కార్య దర్శి నాగమణి, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

# శ్రీ సరస్వతి శిశు మందిరాల వసంత పంచమి

# చిన్నారుల విద్యా వికాసానికి నవ వసంతం

## పెద్ద శంకరం పేట శ్రీ సరస్వతి శిశు మందిరం ప్రధానాచారి బంజే వీరప్ప



మెదక్ జిల్లా, ఫిబ్రవరి 2 ప్రజాకలం ప్రతినిది లావణ్య దంతెల

విద్యా దేవి సరస్వతి దేవి జన్మోత్సవాన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించటం సాంప్రదాయం అని పెద్ద శంకరం పేట ప్రధానాచారి బంజే వీరప్ప తెలిపారు.

ఆదిలాబాద్ లో కొలువైన బాసర సరస్వతి అమ్మవారి వరకు లేదా సుదూర ప్రాంతాల అమ్మవారు వద్దకు వెళ్ళలేని వారికి , ఆర్థిక ఇబ్బందులతో వెళ్ళలేని వారికి, సరస్వతి దేవి నిలయాలైన శ్రీ సరస్వతి శిశు మందిరాలు వసంత పంచమి రోజున చిన్నారులకు అక్షరా భ్యాసం నిర్వహించి వారి విద్యా వికాస ప్రారంభానికి తొలి మెట్టును అంది సున్నాయని తెలిపారు. ఈ సంవ త్సరం కూడా ఈ రోజు ఫిబ్రవరి 3 వ తేది,, సోమ వారం ఉదయం 9 గం లకు నిర్వహించే అక్షరాభ్యాస కార్యక్ర మాన్ని పోషకులు సద్వినియో గించుకోవాలన్నారు. బ్రహ్మణోత్తములతో, యజ్ఞ యాగాదులు, పోషకులు, చిన్నారులతో అమ్మవారి పూజ, అమ్మవారి యంత్ర పూజ గావించి .

అక్షరాభ్యాసం చేయు చిన్నారులకు బాసర సరస్వతి అమ్మవారికి అలంకరించి, ఆశీర్వదిం చిన కుంకుమను, అమ్మవారి యం త్రాన్ని అందిస్తామని వివరించారు...

# బంజారా కాలనీ స్కూల్కు రంగులు వేపించిన ఇండిగో పెయింట్స్ కంపెనీ

మధిర ఫిబ్రవరి 2 (ప్రజా కలం న్యూస్)

మధిర మున్సిపాలిటీ పరిధిలోగల ఇండిగో పెయింట్ డీలర్ షాపు యజమాని లగడపాటి తిరుపతిరావు వారి ఆధ్వర్యంలో ఇండిగో పెయింట్స్



సౌజన్యంతో బంజారా కాలనీలో గల స్కూల్ కు ఇండిగో పెయింట్స్ కంపెనీ వారి సొంత ఖర్చులతో, మధిర పెయింటర్స్ యూనియన్ సహకారంతో స్కూలుకు రంగులు వేపించడం జరిగింది. తదుపరి స్కూల్ యాజమాన్యం మరియు ఎంఈఓ ప్రభాకర్ ఇండిగో పెయింట్ డీలర్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండిగో పెయింట్స్ మేనేజర్ సాగర్ సేల్స్ రిప్రజెంటేటివ్ ఇండిగో డీ లర్ తిరుపతిరావు, ఇండిగో పెయింట్ షాప్ సిరిపురం డీలర్ ప్రేమ భాస్కర్ మరియు పెయింటర్స్ తదితరులు పాల్గొన్నారు. తదుపరి బంజారా కాలనీ స్కూల్ హెడ్మాస్టర్ రాజు ఉపాధ్యాయులు ఎంఈఓ ప్రభాకర్ రావు అలాగే ఇండిగో పెయింట్ డీలర్ ను లగడపాటి తిరుపతిరావు ఘనంగా సన్మానించడం జరిగింది

# డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి

## కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు

మధిర ఫిబ్రవరి 2( ప్రజా కలం న్యూస్)

వైరా లో జరిగిన తన సోదరుడు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు. డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు. వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని వ్యవసాయ క్షేత్రం వద్ద డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు సమాధిని సందర్శించి పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులు అర్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం వెంట ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యం, పీసీసీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.



# కూసుమంచి మండలంలో పర్యటించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కదాళ

## తిరుపతమ్మ స్వాముల అన్నదాన కార్యక్రమానికి రూ. 50వేల విరాళం అందజేత

## మృతుల కుటుంబాలకు పరామర్శ,రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేత.

పాలేరు ఫిబ్రవరి 02(ప్రజా కలం న్యూస్)

పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పాలేరులోని బివి రెడ్డి ఫంక్షన్ హాల్లో ఎర్రగడ్డ తండాకు చెందిన హట్యా నాయక్ అన్న కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ధర్మతండా గోపయ్య సమేత శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి మాలదారుల ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజల్లో పాల్గొని రూ. 50వేల రూపాయలు విరాళం అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కూసుమంచి మండల కేంద్రానికి చెందిన ఆడెపు వెంకన్న కుటుంబం అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా వారిని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం కిష్టాపురం, అగ్రహారం గ్రామాలకు చెందిన వీరస్వామి,కర్ల వెంకటేశ్వరరావు,మల్లెల వెంకయ్య చిన్న కుమారుడు కిరణ్ కుటుంబాలను పరామర్శించి బాధిత కుటుంబాలకు రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం



అందించి అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు. గ్రామాల్లో పలువురిని పలకరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కందాళ వెంట బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఇంటూరి శేఖర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, చేగొమ్మ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ మల్లిడి వెంకటేశ్వర్లు, నాయకులు,పడిశాల గోపి,కందాల వీర అభిమాని వడీత్య బాలు, బుచ్చి బాబు, నలాగాటి నాగయ్య, కిన్నెర బజారు, కార్యకర్తలు,కందాల అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# , బోనకల్ ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మరణించిన వారిని పరామర్శించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

మధిర ఫిబ్రవరి 2 (ప్రజా కలం న్యూస్)

బోనకల్ లో ఇటీవల ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో మృతి చెందిన వ్యవసాయ కూలీ యార్లగడ్డ వరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మృతురాల చిత్రపటం వద్ద పుష్పగుచ్చాలు



వేసి నివాళులు అర్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాద సంఘటనకు సంబంధించి క్షతగాత్రులను వివరాలు అడిగి తెలుసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# నేడే వసంత పంచమి...

## - ప్రత్యేక ఉత్సవాలకు ముస్తాబవుతున్న సాయిబాబా ఆలయం



**ఎల్లారెడ్డి ఫిబ్రవరి 2 ప్రజా కలం ప్రతినిధి :**
వసంతం పంచమని శ్రీపంచమని అని కూడా అంటారు. ఈ రోజు చిన్న పిల్లలతో అక్షరాభ్యాసం చేయిస్తే మంచిది. అందు కోసం సరస్వతి దేవి కొలువు తీరిన బాసర, వర్గల్ దేవాలయాలకు భక్తులు భారీగా తరలి వస్తారు. ఈ వసంత పంచమి సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణంలోని సాయిబాబా ఆలయాన్ని పూలతో విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించారు. అలాగే ఆలయ 21వ వార్షికోత్సవం సందర్భంగా పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం ఉదయం ఆరు గంటలకు కాకడ హారతి, 6:20 నిమిషాలకు సాయిబాబా దివ్య విగ్రహాలకు పంచామృతలతో మంగళ స్నానం అభిషేకం మహా పూజ కార్యక్రమం, ఉదయం 8:30 నిమిషాలకు గణపతి పూజ స్వస్తి పుణ్యాహవా చనము, మాతృక పూజ రిత్విక వర్ణము నవగ్రహ వాస్తు మండలి ముఖ్య కళాశాస్థాపనము, గణపతి హెూమము బలిహారణము పూర్ణాహుతి మహాదాశీర్వచనము, మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి, నైవేద్య ప్రసాద వితరణ, అన్నదానం కార్యక్రమాలు ఉంటాయన్నారు. అలాగే సాయంత్రం 6 గంటలకు సాయిబాబా రథయాత్ర, బాబా పాదుకల పల్లకి సేవ ఎల్లారెడ్డి పట్టణ పురవీధుల నుండి ఊరేగింపుగా బయలుదేరి తిరిగి సాయిబాబా దేవస్థానం వరకు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 6:15 నిమిషాలకు ధూపహారతి, రాత్రి 8 గంటలకు ప్రత్యేక భజన కార్యక్రమాలు, 9 గంటలకు శేజా రతి నిర్వహించడంతో వేడుకలు ముగుస్తాయన్నారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని బాబా ఆశీర్వచనం పొందాలని వారు సూచించారు.

**వసంత పంచమి రోజు ఇలా చేయండి చాలు**

ప్రత్యక్ష నారాయణుడు సూర్య భగవానుడికి అత్యంత ప్రీతికరమైన మాసం.. మాఘ మాసం. ఇంకా చెప్పాలంటే ఇది శుభాల మాసం. వసంత పంచమి నుంచి శివరాత్రి వరకు దాదాపుగా అన్ని పర్వదినాలే. వసంత ఋతువు ఆరంభంలో వసంత పంచమి వస్తుంది. దీనిని శ్రీపంచమి అని కూడా అంటారు. ఈ రోజు చదువుల తల్లి సరస్వతి దేవిని ఆరాధిస్తే.. అత్యంత శ్రేష్టమని శాస్త్ర పండితులు చెబుతున్నారు. పురాణాల ప్రకారం సరస్వతీ దేవి జన్మించిన రోజు.. వసంత పంచమిని జరుపుకొంటారని అంటారు.

**వసంత పంచమి ఎప్పుడు..?**

ఫిబ్రవరి 2వ తేదీ అంటే.. ఆదివారం మధ్యాహ్నం 12 :28 నిమిషాలకు మాఘ శుద్ధ పంచమి తిథి మొదలవుతోంది. ఫిబ్రవరి 3వ తేదీ సోమవారం ఉదయం 10 :13 నిమిషాల వరకు ఈ తిథి ఉంది. సూర్యోదయాన్ని బట్టి.. తిథిని అనుసరించి



పండుగలు జరుపుకోవడం అనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 3వ తేదీని వసంత పంచమి జరుపుకోవాలని పంచాంగకర్తలు స్పష్టం చేస్తున్నారు. ఆ రోజు ఉ.5.00 గంటల నుంచి ఉ.10.00 గంటల వరకు సరస్వతి దేవి పూజకు శుభ సమయమని వారు పేర్కొంటున్నారు.

**వసంత పంచమి.. విశిష్టత**

సరస్వతీ దేవి ఆశీస్సులు ఉంటే సకల కళలతోపాటు విద్య, జ్ఞానం లభిస్తుందని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. అందుకే ఈ రోజు సరస్వతీ దేవిని భక్తులు ప్రత్యేకంగా పూజిస్తారు.

**శ్రీ పంచమి రోజు.. ఇలా చేయండి చాలు.**

సరస్వతీ దేవి అనుగ్రహం లభించాలంటే ఇలా చేయాలని శాస్త్ర పండితులు చెబుతున్నారు. సరస్వతీ దేవిని ఆరాధించే సమయంలో కొత్త పుస్తకాలు, పెన్ను లేదా పెన్సిళ్లు పూజా మందిరంలో ఉంచి పూజించాలి. అదే విధంగా ఈ రోజు కళలకు ఉపయోగించే వస్తువులను సైతం పూజించాలి. ముఖ్యంగా సంగీత వాయిద్యాలను ఈ రోజు ప్రత్యేకంగా పూజించడం వలన ఆయా కళలలో నిష్ణాతులు అవుతారని నమ్మతారు.

**మాఘ మాసంలోనే అత్యధిక వివాహాలు..**

**ఎందుకంటే..**

అలాగే వసంత పంచమి రోజు దేవాలయాలతో పాటు పాఠశాల, కళాశాలల్లో సరస్వతి దేవికి ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తారు. ఈ రోజు.. సరస్వతి దేవికి సంబంధించిన స్తోత్రాలు పారాయణం చేయాలి. అంటే.. 'సరస్వతి నమస్తుభ్యం వరదే కామ రూపిణి' ప్రార్థన శ్లోకంతో పాటు సరస్వతి అష్టోత్తర శతనామాలు, సహస్రనామాలతో అర్చించాలి. ఇక ఈ రోజు.. చంద్రుడు, గురుడు, శుక్రుడు, బుధ గ్రహ దోషాలతో ఇబ్బందులు పడే వారు.. సరస్వతికి పూజలు నిర్వహించడం వల్ల ఆయా గ్రహాల ప్రతి కూల ప్రభావం తగ్గుతుందని చెబుతున్నారు. వసంత పంచమి రోజు సరస్వతీ దేవి ఆరాధన చేసే వారు సాత్విక ఆహారం మాత్రమే తీసుకోవాల్సి ఉంటుందని అంటున్నారు. మద్యం, మాంసాహారానికి ఈ రోజు సాధ్యమైనంత దూరంగా ఉండాలి. ఇలా చేయడం వల్ల ఆ సరస్వతీ దేవి ఆశీస్సులు సంపూర్ణంగా లభిస్తాయి. అలాగే సకల విద్యలు, సకల కళలు సొంతమవుతాయి. పరీక్షల్లో విద్యార్థులు మంచి విజయాలను సొంతం చేసుకుంటారు. ఈ రోజు అత్యంత పవిత్రమైనది కావడంతో.. చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేసి వారి విద్యాభ్యాసం ప్రారంభిస్తే.. ఉన్నత విద్యావంతులు అవుతారని నమ్ముతారు. అందుకే ఈ రోజు చిన్న పిల్లలకు సరస్వతి దేవి సమక్షంలో అక్షరాభ్యాసం చేయిస్తారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాసరలోని సరస్వతి దేవి దేవాలయంతోపాటు ఉమ్మడి మెదక్ జిల్లా వర్గల్‌లోని సరస్వతి దేవాలయంలో చిన్న పిల్లలతో అక్షరాభాస్యం చేయించేందుకు భక్తులు పోటెత్తుతారన్న సంగతి అందరికి తెలిసిందే.




## ఘనంగా డింపుల్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవం

**మల్కాజిగిరి,ఫిబ్రవరి02, (ప్రజా కలం ప్రతినిధి)**
డింపుల్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది.కాకతీయ నగర్‌లోని డింపుల్స్ ప్లే స్కూల్ తమ వార్షికోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,సామాజిక నాయకుడు మండల్ రాధాకృష్ణ యాదవ్,ఇతర ప్రముఖులు మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం ఒకటిన్నర సంవత్సరంలోనే 100 మందికి పైగా విద్యార్థులతో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రీస్కూల్‌గా మేము గర్వపడుతున్నాము. మా పాఠశాలలో అత్యంత శిక్షణ పొందిన మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బృందం ఉంది,ఇది మా చిన్నారులకు నాణ్యమైన విద్య మరియు సంపూర్ణ అభివృద్ధిని నిర్ధారిస్తుందని.మేము ప్లే గ్రూప్,నర్సరీ,ఎల్‌కేజీ మరియు యూకేజీ తరగతులను అందిస్తున్నాము,ఇది బాల్య విద్యకు బలమైన పునాదిని అందిస్తుందని అన్నారు. ఈ విజయానికి మా ప్రిన్సిపల్ టి. దివ్య రాజ్ అంకితభావం మరియు దార్శనిక నాయకత్వం చాలా ముఖ్యమైనది బాల్య విద్య పట్ల ఆమెకున్న నిబద్ధత, మనస్తత్వ శాస్త్రంలో ఆమెకున్న నైపుణ్యం పాఠశాల యొక్క పోషణ వాతావరణాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించాయి.ఆమె మార్గదర్శకత్వంలో,డింపుల్స్ ప్లే స్కూల్ ప్రతి బిడ్డకు సురక్షితమైన, ఆకర్షణీయమైన మరియు సమ్మిళితమైన స్థలాన్ని అందిస్తూ అభివృద్ధి చెందుతోందని చెప్పారు. అదనంగా,ప్రిన్సిపల్ టి.దివ్య రాజ్ ఆటిస్టిక్ పిల్లల చిన్న బ్యాచ్ కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఇది వారిని సాధారణ పాఠశాలకు వెళ్లడానికి సహాయపడుతుందని. ప్రతి బిడ్డ,వారి సవాళ్లతో సంబంధం లేకుండా,వారి విద్యా ప్రయాణంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన మద్దతును పొందేలా ఆమె కృషి చేస్తుందని తెలిపారు.

## పద్మారావు గౌడ్ తో మంద కృష్ణ మాదిగ భేటీ

### ఆరోగ్యం పై ఆరా,లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమంకు మద్దతు

**సికింద్రాబాద్: ఫిబ్రవరి 2 ప్రజాకలం ప్రతినిధి**
గుండె పోటుకు గురై కోలుకున్న సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ను ఎంఆర్పీఎస్. వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ మర్యాద పూర్వకంగా కలిశారు. మోండా మార్కెట్ లోని ఆయన నివాసంలో కలుసుకొని పరామర్శించారు,ఆరోగ్యం పై అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.మరో వైపు ఈ నెల 7 వ తేదిన తలపెట్టిన సభకు మద్దతు కోరారు. ఎల్బీ



స్టేడియంలో నిర్వహించే వేల గొంతుకలు,లక్ష డప్పులు కార్యక్రమానికి మద్దతును కోరారు. అందుకు పద్మారావు గౌడ్ సానుకూలంగా స్పందించి మద్దతును తెలిపారని మంద కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, యువ నేతలు కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, బీ.ఆర్.ఎస్. నాయకుడు లింగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## చింతల్ భగత్ సింగ్ నగర్ లో మేఘ జాబ్ మేళా

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ పరిధి భగత్ సింగ్ నగర్ కమిటీ హాల్ వద్ద కోడి ఆదిత్య ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈయొక్క అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగ పరచుకోవాలన్నారు. నేటి పోటి ప్రపంచంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో ముందుకు వచ్చిన ఆదిత్యను అభినందించారు. నేటి యువతకు విద్య ఉపాధి ఉద్యోగం మంచి మార్గాలు ఎన్నుకున్న ముందుకు సాగాలని సూచించారు. ఈకార్యక్రమంలో డా.మల్లారెడ్డి, సదానంద్,128 డివిజన్ అధ్యక్షులు రాజేష్ చారీ,132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు రాజు, నర్సింహా, తులసి, నార్లకంటి దుర్గయ్య, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, తిరపతి, అరవింద్, సతీష్, వినోద్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి భవన నిర్మాణ కార్మికులకు అడ్డా స్థలం కేటాయించాలని సిఐటియు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కొంపల్లి మెయిన్ రోడ్ లో ఉన్న భవన నిర్మాణ కార్మికులకు అడ్డాస్థలం కేటాయించి షెడ్డు మంచినీటి సౌకర్యం మూత్రశాలలు ఏర్పాటు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం భవన నిర్మాణ కార్మికులకు అడ్డా ఏర్పాటు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ...కొంపల్లి భవన నిర్మాణ కార్మికుల అడ్డాను నమ్ముకుని చాలా సంవత్సరాల నుండి ఇక్కడి నుండి పనులకు వెళ్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. రోడ్డు వెడల్పు వలన అడ్డా స్థలం లేకుండా పోయిందని తెలిపారు. తక్షణమే అడ్డా స్థలాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో సుమారు 800 మంది కార్మికులు ఉన్నారని వారికి ఎలాంటి సౌకర్యం లేక



ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసమస్యను ఇప్పటివరకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం చేయలేదని తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి భవన నిర్మాణ కార్మికులకు అడ్డా స్థలం కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు శ్రీనివాస్, శీను, రాజు, స్వామి, మల్లేష్, శ్రీను, యాదగిరి, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.,..

## కేంద్ర బడ్జెట్ పేదలకు, కార్మికులకు, నిరుద్యోగులకు ఉపయోగం లేదు

### -సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్.

ప్రజాకలం/ జగద్గిరిగుట్ట
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శనివారం నాడు పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ మేడిపండు లాగా పైకి మంచిగా ఉండి లోపల మొత్తం ఉత్తదేనని, బడ్జెట్ ప్రవేశ పెట్టడాన్నీ నిరసిస్తూ ఆదివారం రోజున సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట శాఖ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారూ మాట్లాడుతూ... దేశ ప్రజలు పెరుగుతున్న ధరలతో ఇబ్బంది పడుతుంటే ఆ ధరలు తగ్గదల గురించి మాట్లాడకుండా, నిరుద్యోగం పెరుగుతుంటే నిరుద్యోగుల సమస్యల గురించి మాట్లాడకుండా, ఎంతమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని మాట్లాడకుండా, క్షీణిస్తున్న రూపాయి విలువ బలోపేతంపై చర్చించకుండా కేవలం పై పూతగా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఢిల్లీ, బీహార్ లాంటి రాష్ట్రాలలో ఉన్న ఉద్యోగుల ఓట్లను సాధించడం పైనే దృష్టి పెట్టుకుని 12 లక్షల లోపు వారికి ఇన్కమ్ టాక్స్ రద్దు అనే నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. దీనివల్ల కేవలం 7.5 కోట్ల మంది ప్రజలకు మాత్రమే ఉపయోగపడుతుంది కానీ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి 60 శాతం జనాభా రైతులకు, రైతు కూలీలకు ఉపయోగపడేటువంటి ఎటువంటి నిర్ణయాన్ని తీసుకోలేదని ఇది కేవలం ప్రచార ఆర్భటానికి తప్ప ప్రజలకు మాత్రం ఎలాంటి ఉపయోగం లేదని విమర్శించారు. తెలంగాణకు ఎటువంటి నిధులను కేటాయించకుండా రాష్ట్రాలపైన కూడా సవతి ప్రేమను చూపిస్తుందని, తెలంగాణలో ఉన్న ఎనిమిది మంది బిజెపి ఎంపీలు రాష్ట్రానికి ప్రత్యేక నిధులు సాధించడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. వెంటనే గత బడ్జెట్లో చెప్పినట్లు బయ్యారం ఉక్కు కర్మాగారం, గిరిజన విశ్వవిద్యాలయం, మూసి ప్రాజెక్టు




సుందరీకరణ, మెట్రో కారిడార్, రీజినల్ రింగ్ రోడ్ కి నిధులు తీసుకురావాలని లేకపోతే రాజీనామా ఇచ్చి సన్యాసం పుచ్చుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, మండల సహాయ కార్యదర్శి దుర్గయ్య, కోశాధికారి సదానంద్, శాఖ కార్యదర్శి సహదేవారెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు అరవింద్, సిపిఐ నాయకులు ఇమామ్, కొండన్న, ప్రభాకర్, నాగేష్ చారి, శ్రీనివాస్ చారి, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## శీనన్నకు శుభాకాంక్షలు..

### కూసుమంచి లో ఘనంగా "బీఎస్ఆర్" పుట్టిన రోజు వేడుకలు.

పాలేరు ఫిబ్రవరి 02(ప్రజా కలం న్యూస్)
పాలేరు బీఎస్ఆర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు . కూసుమంచి మండల కేంద్రంలోని పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆ క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి (శీనన్న) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి స్వీట్ తినిపించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నా పుట్టిన రోజు వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు ఉదయం రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీర్వాదం పొందానని, ఆయన తో పాటు ప్రసాద్ రెడ్డి, దయాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వాదించారని అన్నారు. మీరందరు నాపై ప్రేమను ఉంచి నేరుగా కొందరు, పోన్ చేసి కొందరు నాయకులు శుభాకాంక్షలు తెలియజేయడం చాలా సంతోషకరమని అన్నారు. మీ రుణం తీరలేనిది, మీ అందరికి రుణపడి ఉంటానని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తోనే మా జీవితం ఉంటుందని, ఆయన మాటే మాకు శాసనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో పార్టీ బలోపేతం కోసం మనమంతా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, మొహమ్మద్ హాఫీజుద్దీన్, బజ్జూరి వెంకట్ రెడ్డి, పెంద్ర అంజయ్య, కంచర్ల జీవన్ రెడ్డి, చాట్ల పరుశురాం, కొండా శ్రీనివాస్ రావు, బానోతు రవికుమార్, బెజవాడ శ్రీకాంత్, జర్పుల సురేష్, చాట్ల సత్యనారాయణ, కొండా మహిపాల్, మునగంటి రాములు, వీరారెడ్డి, సైదా నాయక్, పవన్ రెడ్డి , హలావత్ చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com



# అంత్యక్రియలకు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

### -దాతృత్వం చాటిన రంబాల

### కార్తీక్ రైతు మిత్ర ఏజెన్సీస్ "ప్రో"

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఫిబ్రవరి 02 : ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ కన్నాపురం గ్రామానికి చెందిన కుర్సం.భద్రయ్య(41), పోడియం.రాజారావు (31) శుక్రవారం నాడు తమ స్నేహితుడని పరామర్శించేందుకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో స్నేహితులిద్దరికీ ఘోర ప్రమాదం జరగడంతో అక్కడికక్కడే మృతి చెందారు.వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మృతులు ఇద్దరికి లక్ష్మీపురం గ్రామంలో ఉన్నటువంటి రైతు మిత్ర ఏజెన్సీస్ ఎరువుల దుకాణం యొక్క రైతు సోదరులు కావడంతో ఆర్థికంగా నిరుపేద కుటుంబాలని ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రో'రంబాల.కార్తీక్ మృతుల కుటుంబానికి ఒక్కొక్కరికి 5000 వేలు చొప్పున మొత్తం 10వేల రూపాయలు మృతుల కుటుంబ సభ్యులకు రంబాల.కార్తీక్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పూనేం. వెంకటరావు, సొందే.రమేష్, బుద్ధుల .నాగేష్ వాసం.ధర్మరాజు గ్రామ పటేల్ సవలం. రామయ్య పాల్గొన్నారు.

# గోళ్లపాడులో స్వామివారి ప్రతిష్ఠ వేడుకకు.. రూ. 50 వేలు పంపిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

### -ఆలయ కమిటీ బాధ్యులకు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్

### -తన వంతుగా రూ. 20 వేలు ఇచ్చిన కొప్పుల

పాలేరు ఫిబ్రవరి 02(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం రూరల్ పరిధిలోని గోళ్ళపాడు గ్రామంలో శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవం ఈనెల మూడవ తేదీన నిర్వహించనుండగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి.. అపార దైవ భక్తితో, ఆధ్యాత్మిక చింతనతో రూ. 50 వేలు పంపారు. ఈ మేరకు.. కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ ఆలయ కమిటీ బాధ్యులకు ఆదివారం ఆ నగదును అందజేశారు. అలాగే.. తన వంతుగా రూ. 20 వేలను ఆ స్వామివారి సేవ కోసం అందజేసి.. తన భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గారు పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉన్నారని.. అయినప్పటికీ తన ద్వారా స్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవం కోసం ఈ మేరకు నగదు పంపినట్లు తెలిపారు. ఆ దేవుడి కటాక్షం.. ప్రజలపై సదా ఉండాలని.. ఈ దైవకార్యం ఫలప్రదం కావాలని ఎంపీ గారు ఆకాంక్షించినట్లు తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు, ప్రజలు ఖమ్మం ఎంపీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో..: మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు మక్కా శేఖర్ గౌడ్, మద్ది కిషోర్ రెడ్డి, పోలేపల్లి మాజీ సర్పంచ్ కూర్మా రావు, తనగంపాడు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ శ్రీను, ఎం వెంకటాయపాలెం మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగా శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రామయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్, నాయకులు పాపా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంతులు నాయక్.. పలువురు కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్ కు నిరసనగా బడ్జెట్ కాపీ పత్రాలు దహనం

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఫిబ్రవరి 02:-

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి మొండి చేయి చూపడానికి నిరసనగా సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో గుండాల కాలనీ లో బడ్జెట్ కాపీ పత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శివర్గ సభ్యులు పులుసు బాలకృష్ణ మాట్లాడుతూ విభజన చట్టం లోని హామీలను కేంద్రం పక్కన పెట్టిందన్నారు. విభజన చట్ట ప్రకారం వచ్చిన ఏ సంస్థకు నిధులు కేటాయించలేదని, విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ఐఐఐటీ, గిరిజన యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ, దుగ్గరాజపట్నం పోర్ట్, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, రాజధాని నిర్మాణానికి నిధుల కేటాయింపు లో తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఉపాధి హామీ నిధుల కేటాయింపు, ఎరువుల పై సబ్సిడీ తగ్గించిందన్నారు. బడ్జెట్ లో పోలవరం నిర్వాసితుల ఊసే ఎత్తలేదన్నారు. బీమా రంగంలో 100 శాతం ఎఫ్డిఐలు అనుమతి ఇవ్వడం, ప్రభుత్వ రంగ సంస్థల నుండి పెట్టుబడుల ఉపసంహరణ చేపట్టడం, జాతీయ ఉపాధి హామీ కి నిధులు ఎండగట్టడం ప్రజా వ్యతిరేక బడ్జెట్ ని తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు ఐ పద్మ, జి హరి, నాయకులు తోట శ్రీను, నూతలపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# 'త్రిష' ప్రతిభకు భద్రాద్రి జేజేలు ...!

### - కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన భద్రాచలం ఎమ్మెల్యే
### - త్రిషను తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుంది :-
### - భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం




ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఫిబ్రవరి 02: అండర్ -19 ఐసీసీ వరల్డ్ కప్ మహిళా క్రికెట్ టోర్నమెంట్ భారత జట్టు కైవసం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిషను నెహ్రూ కప్ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం భద్రాచలం పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదాన సమీప ప్రాంగణంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి త్రిషకు శుభాకాంక్షలు తెలిపారు. నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి అధ్యక్షతన, క్రికెట్ ప్రేమికులు ముర్ల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అభినందన సమావేశంలో... ఎమ్మెల్యే మాట్లాడుతూ త్రిష చూపిన ప్రతిభను ఎంతగానో కొనియాడారు. త్రిషను తీర్చిదిద్దిన తండ్రి జిమ్ రామ్ రెడ్డిని, ఆయన సతీమణిని, కుటుంబ సభ్యులను కోచ్ లను అభినందించారు. 1994 నుంచి నెహ్రూ కప్ ను నిర్వహిస్తూ...ఇటువంటి గొంగడి త్రిశలను ఉన్నత స్థానానికి తీసుకెళ్లిన నెహ్రూ కప్ నిర్వాహకుల సేవలను ప్రసంసిం చారు.

గొంగడి త్రిష క్రికెట్ ప్రగతిలో నెహ్రూ కప్ బీజం వేయటం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా త్రిషను ప్రోత్సహిస్తామని...ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి గారితో మాట్లాడతానని ఎమ్మెల్యే వెల్లడించారు.

ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, క్రికెట్ ప్రేమికులు ముర్ల రమేష్, పట్టణ ప్రముఖులు కంభంపాటి సురేష్ కుమార్, చల్లగుల్ల నాగేశ్వరరావు,గోల్ల భూపతిరావు, గాదే మాధవరెడ్డి, సాని కొమ్ము శంకర్ రెడ్డి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటమల్ల సురేష్ బాబు, భీమవరపు వెంకట్ రెడ్డి,పూనెం కృష్ణ, రంగారెడ్డి, మారెడ్డి శివాజీ, మహిళా నాయకురాలు సరిత, పద్మప్రియ, నెహ్రూ కప్ ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కమిటీ సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్,బాల మురళి,గుమ్మడపు దుర్గాప్రసాద్, క్రికెట్ కోచ్ సుబ్రహ్మణ్యం, అశోక్, గుంటూ రాజేష్, సొంది రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడలకు ప్రద్దన్యం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### -గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు క్రీడా పోటీలు దోహదం

### -హెూరా..హెూరీగా నందిగామ ప్రీమియర్ లీగ్ సీజన్ 8 క్రికెట్ పోటీలు

### -క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం



నందిగామ ఫిబ్రవరి 02 ( ప్రజా కలం ప్రతినిధి ): నందిగామలో ఏర్పాటు చేసిన క్రికెట్ టర్ణమెంటుకు హాజరైన షద్నగర్ ఎంఎల్ఏ విర్లపల్లీ శంకర్. నందిగామ మండల కేంద్రంలోని విక్టరీ క్రికెట్ గ్రౌండ్ లో ఎంపిటిసి కొమ్ము కృష్ణ హార్దిక సహకారంతో గత 15 రోజులుగా నిర్వహిస్తున్న నందిగామ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ చివరి దశకు చేరుకోవడంతో ఆదివారం మొంబై ఇండియన్స్ మరియు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూర్ టీమ్స్ మధ్య నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిధిలుగా పాల్గొని ఇరు జట్లను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన ఓరా ఓరి ఫైనల్ మ్యాచ్ లో ఎన్ పి ఎల్ -8 క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ముంబై ఇండియన్స్ నిలిచింది .రన్నర్ గా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూర్ నిలిచింది అనంతరం ఫైనల్ ల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఎంపిటిసి కొమ్ము కృష్ణ ,చంద్రపాల్ రెడ్డి ,కాంగ్రెస్ శ్రేణులతో కలిసి గెలుపొందిన క్రీడా జట్లకు బహుమతులు అందజేశారు.ముంబై ఇండియన్స్ కెప్టెన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి 30 వేల రూపాయల నగదుతో పాటు బహుమతిని కైవసం చేసుకోగా రన్నర్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూర్ కెప్టెన్ వి.కరుణాకర్ రెడ్డి 20 వేల రూపాయల నగదుతో పాటు బహుమతిని పొందారు. అనంతరం ఎంపిటిసిలు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే క్రీడలను అలవాటుగా అలమరుచుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలంటే ఆటలు ఎంతో అవసరమన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి శివ శంకర్ గౌడ్ ,దంగు శ్రీనివాస్ ,బ్లాక్ ఆఫీస్ అధ్యక్షుడు బాల్ రాజ్ గౌడ్ ,ముబారక్ భాయ్,ఎఎంసి డైరెక్టర్ సి. నర్సింలు ,బంట్రుపు జంగయ్య ,ధార లింగం ,సి కృష్ణ గౌడ్ ,అడ్వాకేట్ అంజు యాదవ్ , శివగాళ్ల సుమన్ ,ఏకుల అంజయ్య ,కుందరం వెంకట్ రెడ్డి ,బంట్రుపు లింగం ,విద్యకమిటి చైర్మన్ జంగారి రాములు ,శ్రీశైలం ,ఎం.శ్రీనివాస్ , క్రీడాకారులు ,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి వెండి శఠగోపం వితరణ

తుర్కపల్లి, ఫిబ్రవరి 02(ప్రజా కలం ప్రతినిధి)



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలో గల పలుగుల మైసమ్మ దేవాలయం లో కాప్రా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు ఏచూరి వెంకట ఉపేంద్ర నాగేశ్వరరావు అమ్మవారికి వెండి శఠగోపం బహుకరించారు . ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కొక్కొండ సత్తయ్య గౌడ్ ఆయన కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,వాసాలమర్రి గ్రామస్తులు పాల్గొన్నారు



# కొంపల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా కృష్ణ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కొంపల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్ కృష్ణారెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంత్ రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ.... కొంపల్లి ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకు రాకుండా అధికారులు వ్యవహరించాలని సూచించారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ప్రతులు దగ్ధం



భూదాన్ పోచంపల్లి బీజనవరి 02,( ప్రజా కలం ప్రతినిధి)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ కేంద్రంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి దుబ్బాక జగన్ మాట్లాడుతూ. కేంద్ర బిజెపి ప్రభుత్వం మొత్తం పెట్టుబడి దారుల కనుసైగల్లో కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు నేడు ప్రజా వ్యతిరేక బడ్జెట్ను ప్రవేశపెట్టి నేడు విద్యార్థులకు విద్యను అందని ద్రాక్ష లాగా మార్చే ప్రయత్నం చేస్తూ ఒకవైపు ప్రజలకు అవసరమైన కనీసం విద్యతో పాటు వైద్య రంగాన్ని కూడా బడ్జెట్ను సరైన విధంగా కేటాయించడంలో ప్రత్యక్షంగా కనిపిస్తుంది కానీ నేడు ఒక దేశంలో అభివృద్ధి జరగాలంటే విద్యా వైద్య తో పాటు ఉపాధి హామీ కి గ్రామీణ అభివృద్ధి కి సరైన నిధులు కేటాయించినప్పుడే అభివృద్ధి చెందుతుందని అన్నారు నేడు అభివృద్ధి పేరుతో బడా పెట్టుబడిదారుల కోసం అనేక రాయితులనిస్తూ పేద మధ్యతరగతి వారిపైన అనేక పారాల మోపుతుందని పెట్టుబడుదారుల రాయితీలను చేస్తూ రాయితీలు చేసిన మొత్తం డబ్బులను పేద ప్రజల పైన వసూలు చేసే పనిలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే అన్ని రంగాల వారికి సరైన బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సభ్యులు మంచాల మధు ,పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి ,పోన్నముని కృష్ణ, నాయకులు అలి తదితరులు పాల్గొన్నారు.

# డి.రేపాక గ్రామంలో క్రీడా కార్యక్రమములో పాల్గొన్న పవన్ సాయి హాస్పిటల్ అధినేత - డాక్టర్" ఆలేటి శ్రీనివాస్ గౌడ్

అడ్డగూడూరు/ఫిబ్రవరి 02(ప్రజాకలం ప్రతినిధి)



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగుడూరు మండల పరిధిలోని డి.రేపాక గ్రామంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడల్లో భాగంగా రెండో రోజు జరుగుతున్న పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన పేద ప్రజల పెన్నిధి,ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత డాక్టర్"ఆలేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. క్రీడలు వాడడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.చదువుతో పాటు ఆటల్లో రాణించాలని క్రీడాకారులను అభినందించారు. నాది పక్క మండలం శాలిగౌరారం గ్రామం తుడిమిడి నుండి హైదరాబాదు లో నడుపుతున్న పవన్ సాయి హాస్పిటల్ అని ఎల్బీనగర్ లో నిర్మించిన అధినేత పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో చికిత్స అందించడంలో మా యజమాన్యం ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమం లో వెంకన్న , బాలెంల మధు, అల్వాల శంకర్,గ్రామ క్రీడాకారుల యజమాన్యం డాక్టర్''ఆలేటి శ్రీనివాస్ గౌడ్ కు శాలువతో ఘన సన్మానం చేశారు.

# చిత్రం " ది అవార్డ్ 1996"

## చేనేత కళాకారులపై చిత్రం అభినందనీయం

## ది అవార్డ్ ట్రైలర్ ను విడుదల చేసిన సురేష్ ప్రొడక్షన్స్ అధినేత దగ్గుబాటి సురేష్ బాబు






**భూదాన్ పోచంపల్లి జనవరి 02,(ప్రజా కలం ప్రతినిధి)**

దేశానికి రైతన్న ఎంత ముఖ్యమో.. దేహానికి నేతన్న అంతే ముఖ్యం. అలాంటి చేనేత రంగంలో ప్రతిభా వంతులైన కళాకారులు దళారుల చేతుల్లో ఎలా మోసపోతున్నారనే కథాంశంతో భూదాన్ పోచంపల్లికి చెందిన యువ దర్శకుడు బడుగు విజయ్ కుమార్ దర్శకత్వం వహించిన చిత్రం " ది అవార్డ్ 1996" . పలు యదార్థ సంఘటన ఆధారంగా మెగా మేజ్ ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై శ్రీకాంత్ సి సమర్పణలో చిరందాసు ధనుంజయ్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో సురేష్ ప్రొడక్షన్స్ అధినేత శ్రీ సురేష్ బాబుగారి చేతుల ది అవార్డ్ ట్రైలర్ ను విడుదల చేశారు. ట్రైలర్ ఆధ్యంతం వీక్షించిన సురేష్ బాబు గారు... దర్శక నిర్మాతలు, నటీనటులు, సాంకేతిక నిపుణులను అభినందించారు. ఈ సందర్భంగా సురేష్ బాబుగారు మాట్లాడుతూ... ది అవార్డు 1996 ట్రైలర్ చాలా బాగుంది. మంచి హృదయంతో ఈ సినిమా తీశారు. చేనేత కళాకారులు, వారి సమస్యలను సమాజానికి చూపించాలనుకోవడం అభినందనీయం. సోషల్ రిలవెంట్ టాఫిక్ ఇది, ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది అన్నారు. అనంతరం చిత్ర యూనిట్ కు సంబంధించిన ఇతర వివరాలను సురేష్ బాబు గారు అడిగి తెలుసుకున్నారు. తమ మూవీ ట్రైలర్ ను సురేష్ బాబు విడుదల చేయడం పట్ల నిర్మాత ధనుంజయ్ ఆనందం వ్యక్తం చేశారు. ఎంతో అనుభవం ఉన్న నిర్మాత సురేష్ బాబుకు ట్రైలర్ నచ్చడం, సినిమా గురించి అడిగి తెలుసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

ట్రైలర్ కంటే సినిమాలో ప్రేక్షకులకు ఆకట్టుకునే ఎన్నో అంశాలున్నాయన్నారు. త్వరలోనే ది అవార్డ్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని తెలిపారు. ఈ చిత్రంలో శివరామ్ రెడ్డి, సాయి చందన జంటగా నటించగా బన్నీ అభిరన్ కీలక పాత్ర పోషించారు. ప్రశాంత్ మార్క్ సంగీతాన్ని అందించగా లింగా గౌడ్ సినిమాటోగ్రాఫర్ గా పనిచేశారు. రాజ్ చెన్నూరి, పవన్ ఎడిటింగ్ చేశారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి యువకుడు మృతి

శామీర్ పేట / ఫిబ్రవరి 02 ( ప్రజా కలం ప్రతినిధి ) :

ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి యువకుడు మృతి చెందగా మరో ఇద్దరు యువకులు గాయాలైన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామానికి చెందిన మధు, మణిదీప్, బన్నీలు కలిసి మణిదీప్ ద్విచక్ర వాహనంపై మూడు చింతలపల్లికి వెళ్లి వస్తుండగా కేశవరం మూలమలుపు బంగారు గుట్ట శివాలయం వద్దకు రాగానే బన్నీ నడిపిస్తున్న ద్విచక్ర వాహనము అదుపుతప్పి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో బన్నీ(19) అక్కడికక్కడే మృతి చెందగా మధు(22), మణిదీప్(21) లకు గాయాలు అయ్యాయి. గాయాలైన మధు, మణిదీప్ లను చికిత్స నిమిత్తం ఆర్ వి ఎం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# వివాహానికి చేయూత.

వలిగొండ ఫిబ్రవరి 2 ప్రజాకలం: మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన తెల్దురి కమలమ్మ బాలమల్లు గార్ల కుమార్తె నవనీత వివాహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ఆడబిడ్డ పెళ్లి కానుకగా పదివేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి నోముల మల్లేష్,సిరికొండ జహంగీర్, చేవ్వ బిక్షపతి,దంతూరి రవిశంకర్,చిట్టబోయిన రమేష్,వనగంటి సత్యనారాయణ,తెల్దురి మల్లేష్,పంతంగి రాజు,ఖాజా బాబా తదితరులు పాల్గొన్నారు

## అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

# ముఖ్య కార్యకర్తల సమావేశం

## అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్





**అడ్డగూడూరు/ఫిబ్రవరి 02 (ప్రజాకలం ప్రతినిధి)**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడు లింగయ్య యాదవ్ మాట్లాడుతూ.. మన దళిత ఎమ్మెల్యే మందుల సామెల్ అన్న తుంగతుర్తి నియోజకవర్గంలో 52,000 వేల పైన మెజార్టీతో గణ విజయం సాధించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే కొంతమంది లీడర్లు ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా ప్రెస్ మీట్లు పెట్టడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులె ఎమ్మెల్యే పై కాంగ్రెస్ పార్టీ పైన చెడ్డ పేరు తేవడానికి వెనకాడతలేరన్నారు. ఎమ్మెల్యే ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఫిబ్రవరి 3న మోత్కూర్ లో జరిగే సభకు ఎమ్మెల్యేకు గాని మండల పార్టీ నాయకులకు గాని ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్,కోప్పలు నిరంజన్ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి,టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటుకాల చిరంజీవి, బాలెల సైదులు,మోత్కూర్ మార్కెట్ కమిటీ బాలెంల విద్యాసాగర్,మేకల పవన్, మహిళ అధ్యక్షురాలు, విజయమ్మ, అడ్డగూడూరు గ్రామ శాఖ అధ్యక్షుడు సోమిరెడ్డి, వెల్దేవి గ్రామ శాఖ అధ్యక్షుడు మంటీపల్లి గంగయ్య,ఆజింపేట గ్రామశాఖ అధ్యక్షుడు బొమ్మగాని సైదులు, కొండంపేట గ్రామశాఖ అధ్యక్షుడు ఇటికాల సుధాకర్,కంచనపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు వెంకన్న,రేపాక గ్రామశాఖ అధ్యక్షుడు పరశురాములు, బొడ్డుగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు కొమ్ము నాగరాజు, మానేకుంట గ్రామశాఖ అధ్యక్షుడు దేశబోయిన వీరయ్య,గట్టుసింగారం గ్రామశాఖ అధ్యక్షుడు మార్త ఆంజనేయులు, జానకిపురం గ్రామశాఖ అధ్యక్షుడు ననుబోతు సోమయ్య, చిన్నపడిశాల గ్రామశాఖ అధ్యక్షుడు తీగల జ్ఞానేందర్ రెడ్డి, కోటమర్తి గ్రామశాఖ అధ్యక్షుడు చిత్తలూరి సోమయ్య, చిర్రగూడూర్ గ్రామశాఖ అధ్యక్షుడు సోమనారి, గోవిందపురం గ్రామశాఖ అధ్యక్షుడు రవి,లక్ష్మీదేవికాల్వ ధర్మారం వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్చార్జ్‌లు, స్టాప్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను

సంప్రదించాల్సిన నంబరు:
+91 95535 39999

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



# బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య

# ముమ్మాటికి ప్రభుత్వ హత్యే: మాజీమంత్రి హరీష్ రావు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

"హైడ్రా ఏర్పాటు – రియల్ ఎస్టేట్ రంగం కుదేలు" తో అప్పుల పాలైన కొంపల్లికి చెందిన బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్యకు పాల్పడగా, ఆదివారం మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కొంపల్లిలోని వేణుగోపాల్ రెడ్డి నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడు తూ బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య ప్రభుత్వ హత్యేనని, ప్రభుత్వ అసమర్థ పాలన – అనాలోచిత నిర్ణయాలతోనే రాష్ట్రంలో రియల్టర్ల, బిల్డర్ల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. పిల్లల పెళ్లిళ్ల కోసం, చదువుల కోసం ఆపదలో ఉన్న వారు అమ్ముకుందామంటే ప్లాట్లు అమ్ముడుపోని దుస్థితి నెలకొందని తెలిపారు. గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ రియల్ ఎస్టేట్ రంగంలో దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా, విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టేలా హైదరాబాద్ ను పెట్టుబడులకు స్వర్గధామంగా మారిస్తే, నేడు కాంగ్రెస్ పాలకులు మాత్రం వారి అనాలోచిత నిర్ణయాలతో ప్రజలను భయపెట్టే విధంగా హైడ్రాను



ఏర్పాటుచేసి పెట్టుబడులు ముంబై, నోయిడా, బెంగుళూరు వంటి ప్రాంతాలకు తరలిపోయే విధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారు. బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహ త్యతో వారి కుటుంబ సభ్యులు దిక్కుతోచని పరిస్థితిలో ఉంటే ప్రభుత్వం కానీ, బిల్డర్ అసోసియేషన్ సభ్యులు ఎవరు వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని జీవితాంతం పరామర్శించక పోవడం బాధాకరంగా ఉందని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ అంటే నాకు బాగా తెలుసు అని మాటల్లో చెప్పడం కాదు, మీరు వచ్చి వేణుగోపాల్ రెడ్డి కుటుంబంతో మాట్లాడండి, వారి కష్టాన్ని అర్థం చేసుకోండి, భవిష్యత్తులో మిగతా బిల్డర్లకు ఈ పరిస్థితి రాకుండా చర్యలు చేపట్టండి.

బడబడ బిల్డర్ లతో సమావేశాలు నిర్వహించి రియల్ ఎస్టేట్ అంతా బాగానే ఉందని చెప్పడం కాదు, చిన్నచిన్న బిల్డర్ లతో మాట్లాడండి. రేకాడుతే గాని డొక్కాడని బిల్డర్లు ఎంతోమంది రాష్ట్రంలో ఉన్నారు. హెచ్ఎండిఏ, జీహెచ్ఎంసీ పరిధిలో ఆలస్యం ఎందుకు అవుతుంది, లంచాల పేరిట వేదింపులు ఎందుకు ఎక్కువవుతున్నాయి ప్రశ్నించారు. ఎందుకు రాష్ట్రంలో ఈ పరిస్థితి నెలకొంది. మున్సిపల్ శాఖ మంత్రిగా మీరే ఉన్నారు. రియల్ ఎస్టేట్ రంగంపై సమీక్షా సమావేశం నిర్వహించండి.

బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబానికి మా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily

ప్రకటనలకు ఆహ్వానం

క్లాసిఫైడ్స్
లీగల్ నోటీసులు
ప్రారంభోత్సవం
స్వదేశాగమనం
షష్టిపూర్తి మహోత్సవం

- జన్మదిన శుభాకాంక్షలు
- షష్టిపూర్తి మహోత్సవం
- వివాహ మహోత్సవం
- శ్రద్ధాంజలి
- పదవీ విరమణ

అన్ని రకముల ప్రకటనలకు సంప్రదించండి

94403 52123, 9010972526
79939 41570, 80083 72900
95535 39999, 98490 07793